క్లుప్తంగా

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు



సాక్షి ఎఫెక్ట్..

నడికూడ : మండల కేంద్ర ప్రజల ఇబ్బందులు కళ్లకు కట్టేలా ‘కరెంటు కష్టాలు’ శీర్షికతో ప్రచురితమైన ‘సాక్షి’ కథనానికి విద్యుత్ శాఖ డీఈ స్వామినాయక్, ఏడీఈ దేవేందర్, ఏఈ కె.విశ్వప్రసాద్ స్పందించారు. బుషర్ పోయిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌కు గురువారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఏఈ విశ్వప్రసాద్ మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. 24 గంటల్లోగా సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరామర్శ



శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన న్యూస్ 10 ఎడిటర్ చెన్న రామకృష్ణను అతడి తల్లి శకుంతల మృతి చెందిన సందర్భంగా వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, తదితరులు గురువారం వేర్వేరుగా పరామర్శించారు. తొలుత గండ్ర జ్యోతి, వెంకటేశ్వర్లు, సత్యపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు శకుంతల మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బీజేపీ నాయకులు రాయరాకుల మొగిళి, రమేష్, రామకృష్ణ, రాకేష్‌రెడ్డి తదితరులున్నారు.

నడికూడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన సురావు మధుకర్, కేతపాక సారయ్య, బొల్లం మొగిలి మృతి చెందగా బాధిత కుటుంబాలను తెలంగాణ రైతు విమోచన కమిషన్ రాష్ట్ర చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. తొలుత చనిపోయిన వారి మృతదేహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌రావు, లోకాటి నగేష్, దేవారావు, బాబురావు, సతీష్, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు

కాజీపేట: చందా ఇవ్వలేదనే ఆగ్రహంతో పాఠశాల ఎలా నడుస్తుందో చూస్తానని బెదరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఆయన గురువారం మాట్లాడుతూ దర్గా కాజీపేట శివారులో అలీవ్ హైస్కూల్‌లో కరస్పాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మదాల సతీష్ వద్దకు బిరుదురాజు శ్రీధర్ రాజు అనే వ్యక్తి వచ్చి చందా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.10 వేలు ఇచ్చుకోలేనని కరస్పాండెంట్ చెప్పగా ×నీ లోసుగులు అన్ని నాకు తెలుసు₹ అని బెదిరింపులకు పాల్పడిన రాజుపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

ఖిలా వరంగల్: వరంగల్ పడమర కోటలోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు. పడమరకోటకు చెందిన బేతి రాజశేఖర్, పశ్చిమ కోటకు చెందిన బొల్లం రాజు కుమార్, పుప్పాల సాయికిరణ్, లక్క సాగర్, సంగరబోయిన మహేందర్, బొల్లం నాగరాజు కలిసి పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.1,770 నగదు, 3 సెల్ ఫోన్లు, కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

‘సఖి’ సేవలను వినియోగించుకోవాలి

కాజీపేట అర్బన్: ఆపదలో ఉన్న మహిళలు సఖి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్లు శ్రీదేవి, వినీల సూచించారు. కాజీపేట మండలం అయోధ్యపురంలో సఖి సెంటర్ సేవలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరకట్న, లైంగిక వేధింపులు, భ్రూణహత్యల ఒత్తిడితో బాధపడుతున్న మహిళలకు రక్షణ కల్పించడంతోపాటు వైద్య, న్యాయ, పోలీస్ సలహాలు, తాత్కాలిక వసతి కల్పిస్తామని వివరించారు. బాధితులు 181 లేదా 0870- 2452112 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు

● డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్

కమలాపూర్ : పల్లెల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వీఓఏలు, ఈజీఎస్ క్షేత్ర సహాయకులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు తలపెట్టిన ఎస్‌బీఎం ఫేస్-2 శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలను శుభ్రంగా ఉంచడంలో అధికారుల, ప్రజాప్రతినిధుల, ప్రజల భాగస్వామ్యం కీలకమని చెప్పారు. స్వచ్ఛభారత్ మిషన్ రెండో దశలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆరుగురు సభ్యుల శిక్షణా బృందం అవగాహన కల్పించింది. తడి, పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన, ఓడీఎఫ్ ప్లస్, మహిళల రుతుస్రావ సమస్య, ఇంకుడు గుంతల నిర్మాణం, రెట్రోఫిట్టింగ్, గ్రామ స్వచ్ఛత ప్లాన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శ్రీనివాసకుమార్

మొక్కలు నాటేందుకు ప్రణాళికలు

నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించాలని డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలోని నర్సరీని ఆయన సందర్శించి మాట్లాడారు. నర్సరీలో మునగ, టెకోమా, బొప్పాయి తోపాటు మూడు రకాల పండ్లు, మూడు రకాల పూల మొక్కలు పెంచాలని సూచించారు. వేసవి సీజన్ దృష్ట్యా ప్రతిరోజూ ఉదయం 8 లోపు, సాయంత్రం 4 తర్వాత విధిగా మొక్కలకు నీరు పట్టాలని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో నాటిన మొక్కలకు వారానికి రెండుసార్లు నీళ్లు పట్టాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ విజయ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎంపీఓ విమల, శిక్షకులు డీఎల్‌పీఓ రవిబాబు, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ కుమారస్వామి, జేఈ శ్రీనివాస్, ఎస్‌బీఎం ప్రతినిధులు సంపత్‌కుమార్, ప్రవీణ్, ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

దామెర: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. సభ్యులు పలు అంశాలపై అధికారులను నిలదీశారు. సమస్యలపై మండిపడ్డారు. సమావేశం రసాబాసగా సాగింది. సభ్యుల ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ గత సమావేశంలో చేసిన తీర్మానాల అమలు, పురోగతి వివరించకుండానే సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి ఇప్పటికే రెండు సార్లు శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభించకపోవడంలోని మర్మమేంటని నిలదీశారు. వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, దుర్గంపేట్ ఎంపీటీసీ గండు రాములు జోక్యం చేసుకుని వాగ్వాదానికి దిగారు. దీంతో సభలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికారులు సభ్యులను శాంతింపజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ గరిగె కల్పన కృష్ణమూర్తి, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ యాదగిరి, మిషన్ భగీరథ డీఈ చంద్రునాయక్, ఏఈ సతీష్ కుమార్, విద్యుత్ ఏఈ గుర్రం రమేష్, ఏపీఎం ఝాన్సీ, ఏపీఓ శారద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, జంగం రాణి, మెడికల్ ఆఫీసర్ మంజుల, సర్పంచ్‌లు గోగుల సత్యనారాయణరెడ్డి, వడ్డెపల్లి శ్రీనివాస్, మేడిపల్లి సాంబయ్య, తుత్తురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ శంకర్

అంధత్వ నివారణే ‘కంటి వెలుగు’ ధ్యేయం

కమలాపూర్ : అంధత్వ నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందిస్తారని చెప్పారు. సమస్యను బట్టి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు సైతం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగమూర్తి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు హర్షిణీ ప్రియ, మౌనిక, హెచ్‌ఎంలు సంపత్, రాజగోపాల్, హెల్త్ సూపర్‌వైజర్ విప్లవ్‌కుమార్, ఏఎన్ఎంలు రాధ, సరస్వతి, జ్యోతి, అంగన్‌ఆడీ టీచర్లు శ్రీలత, వినోద, రజిత, ఆశ కార్యకర్తలు రమాదేవి, సరళ, కవిత, షన్ను, ఇందిర పాల్గొన్నారు.



పరీక్ష చేయించుకుంటున్న సర్పంచ్ లింగమూర్తి

ఎల్‌ఓసీల అందజేత



ధర్మసాగర్ : మండల కేంద్రానికి చెందిన దోనకొండ మనోజ్‌రెడ్డి, రాయిగూడెం గ్రామానికి చెందిన చెక్కిల రాజులకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ కాన్సెంట్ (ఎల్‌ఓసీ)లను వారి కుటుంబీకులకు మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హనుమకొండలోని తన నివాసంలో గురువారం అందజేశారు. మనోజ్‌రెడ్డి, రాజు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితిని కడియం శ్రీహరి దృష్టికి సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబెల్లి శరత్, వాంకుడోతు రాజమణి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఒక్కొక్కరికీ లక్ష రూపాయల విలువైన ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడారు. పేదలకు నిత్యం అండగా ఉంటానని చెప్పారు. సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబెల్లి శరత్, వాంకుడోతు రాజమణి మొగిలి, కడియం యువసేన నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హఫీజ్, మండల అధ్యక్షుడు అడిగొప్పుల ప్రవీణ్, గుండె జగన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

● ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి

ఐనవోలు : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్నట్టు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలోని పున్నేలు క్రాస్ సమీపంలోని ఏకశిల ఈ-టెక్నో స్కూల్‌లో ఏకశిల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 529 మంది విద్యార్థులకు పర్కిక, దర్శన్ ఆస్పత్రుల వైద్యులు రాజేంద్రప్రసాద్‌రెడ్డి, దూలం ప్రవీణ్, వర్షారెడ్డి, శ్రావణి చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వాతావరణలో వస్తున్న మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్, ఎల్.అమర్, సుజాత, వెనిశెట్టి అమర్‌నాథ్, అరుణ్, కుమారస్వామి, రజనీకర్ పాల్గొన్నారు.



విద్యార్థికి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు వర్షారెడ్డి

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు లబ్ధి

శాయంపేట : సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు లబ్ధి చేకూరుతోందని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. మండలానికి చెందిన 9 మందికి మంజూరైన రూ.2 లక్షల 500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం వారి ఇళ్లకు వెళ్లి ఆమె అందించి మాట్లాడారు. పేదలను ఆపదలో ఆదుకునేందుకు సీఎంఆర్‌ఎఫ్ ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లత లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు అరికిళ్ల ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, పోడమేకల మమత సంపత్, అబ్బు ప్రకాశ్‌రెడ్డి, బొమ్మకంటి సాంబయ్య, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ముక్కెర అనూష ప్రేమ్‌సాగర్, ఎంపీటీసీలు వావిలాల వేణుగోపాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

అనధికారిక షెడ్లు, బోర్డులు తొలగించాలి

పరకాల : వాహనదారులకు ఇబ్బంది కలిగేలా దుకాణాల ఎదుట అనధికారికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు, పందిర్లు, బోర్డులను రెండ్రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని దుకాణాదారులకు, చిరువ్యాపారులకు స్థానిక మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి స్పష్టం చేశారు. పట్టణంలోని వెల్లంపల్లి, భూపాలపల్లి, హుజురాబాద్ రోడ్లలో కొందరు షాపుల యజమానులు అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న షెడ్లు, తదితరాల వల్ల వాహనదారులు ప్రమాదాలు బారిన పడుతున్నట్టు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఫిర్యాదులు అందడంతో కమిషనర్ స్పందించారు. చర్యలు తీసుకోవాలంటూ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో కొందరు చిరువ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించడాన్ని అధికారులు గురువారం గుర్తించి హెచ్చరికలు జారీ చేశారు. పార్కింగ్ స్థలాలు ఆక్రమించిన తోపుడు బండ్లు తాము సూచించిన గీత దాటితే జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ సిబ్బందితో రోడ్లపైనున్న తోపుడు బండ్లను గీత లోపలికి జరిపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీఓ రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారస్తులకు సూచనలిస్తున్న అధికారులు

‘ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడిస్తాం’

నడికూడ : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి తెలిపారు. మండలంలోని కంఠాత్మకూరు గ్రామంలో గురువారం నిర్వహించిన స్వశక్తి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబం కోసమే కేసీఆర్ అధికారం సాధించుకున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆస్తి వెయ్యి కోట్ల రూపాయలకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. చెన్నకేశవ స్వామి గుట్ట పరిసరాల్లోని భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేశాడని ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాడుతుందని చెప్పారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి అభివృద్ధి చేస్తున్నామంటూనే మోసం చేస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

ఉపాధి పనులు ప్రారంభం



ఆత్మకూరు : మండలంలోని హౌజ్‌బుజుర్గు గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను సర్పంచ్ ఎస్కే.రబియాబీ హుస్సేన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జాబ్ కార్డు కలిగిన పేదలు పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి పనుల్లో తీస్తున్న మట్టిని రైతులు ఉపయోగించుకోవాలని చెప్పారు.

‘చలో ఢిల్లీ’ కరపత్రాల ఆవిష్కరణ

పరకాల : ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను పట్టణంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం దినేష్ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి తదనంతరం విస్మరించినట్టు విమర్శించారు. ఈనెల 27, 28 తేదీల్లో చలో ఢిల్లీ, ఏప్రిల్ 4న హైదరాబాద్ దిగ్బంధం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, పరకాల ఇన్‌చార్జ్ గోనెల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలో కరపత్రాలను ఎంపీపీ మార్నేని మధుమతితో కలిసి ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ ఆవిష్కరించారు. అనంతరం రాజు, సుకుమార్ మాట్లాడారు. అలాగే ఎంపీపీ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదేనని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బొక్కల నారాయణ, కట్కూరి ప్రవీణ్, బరిగల వెంకన్న, బొడ్డు శాంతిసాగర్, కొట్టె కళ్యాణ్, చిలుక రాజు, కట్కూరి రమేష్, మాదాసి కరుణాకర్, బొక్కల అనిల్, మాదాసి మల్లేష్, కట్కూరి ఎలేందర్, రడపాక భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలో చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు మస్కె సదయ్య ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు బండారి పైడి, అధికార ప్రతినిధి జిన్నా అమర్‌నాథ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సదానందం, కోఆర్డినేటర్ గజ్జి సదయ్య, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



పరకాల : కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే చొరవతో రోడ్లకు మహర్దశ

● రూ.3 కోట్లతో నిర్మాణాలు పూర్తి

ఆత్మకూరు : మండల కేంద్రంలో అంతర్గత రోడ్లకు సైతం సీసీ పోశారు. దీంతో గ్రామంలో ఎక్కడ చూసినా సీసీ రోడ్లు కనపడుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి పోచమ్మ సెంటర్ వరకు, అదే దారిలో రజక సంఘం భవనం వరకు గతంలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజలు గతంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టికెళ్లగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.3 కోట్లు మంజూరు చేయించారు. ఈ క్రమంలో ప్రధాన వీధులన్నీ సీసీ రోడ్లుగా మారి ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గ్రామం నుంచి వెళ్తున్న పంట కాల్వలు దశాబ్దాలుగా నిరుపయోగంగా మారగా వాటి మరమ్మతు, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రూ.1.80 కోట్లు మంజూరు చేయించగా పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వయంగా కాల్వల పనులను పరిశీలించి సూచనలు చేశారు. కాల్వలు పూర్తయితే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని రైతులు తెలిపారు.



సీసీ రోడ్డుకు క్యూరింగ్ చేస్తున్న సిబ్బంది

తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వరంగల్ : తెలంగాణలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని వివరిస్తూ గ్రామగ్రామాన తెలుగుదేశం నినాదం మార్మోగేలా చేపట్టనున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేసి, టీడీపీకి పూర్వ వైభవం వచ్చేలా కార్యకర్తలందరూ కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. వరంగల్ స్టేషన్‌రోడ్డులోని ఓ ప్రైవేట్ హోటల్‌లో వరంగల్ పార్లమెంట్ స్థాయి టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ అసెంబ్లీ కోఆర్డినేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో వార్డు, గ్రామ, మండల, డివిజన్, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిల్లో పార్టీ సభ్యత్వాల నమోదును చేపట్టాలని సూచించారు. పార్టీ కమిటీలను పునర్నిర్మాణం చేసి తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గట్టు ప్రసాద్‌బాబు, గన్నోజు శ్రీనివాసాచారి, బాబా ఖాదర్‌అలీ, ఎండీ.రహీమ్, చాడ మరియ, హన్మకొండ సాంబయ్య, విద్యాసాగర్, రవీందర్, శ్రీధర్, నాగవెల్లి సురేష్, ముంజ వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన దంపతులను అరెస్ట్ చేయాలి

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని దళిత మైనర్ బాలుడు మండల కల్యాణ్‌పై దాడి చేసిన దంపతులను అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. బాలుడి కుటుంబాన్ని స్కైలాబ్ బాబుతోపాటు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మంద సంపత్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ గ్రామానికి గురువారం వెళ్లి కలిసి పరామర్శించారు. ఘటనపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడారు. కిరాణ షాప్‌లో తరాజు ముట్టుకున్నాడనే నెపంతో షాప్ యజమాని దంపతులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం దుర్మార్గమన్నారు. దంపతుల మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు బొట్ల కుమార్, మండల కార్యదర్శి మామిడి రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్, డీబీఎఫ్ జిల్లా నాయకులు మాదాసి సురేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొట్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



బాలుడు, అతడి కుటుంబీకులతో మాట్లాడుతున్న నాయకులు

పద్మశాలి సంఘంలో సభ్యత్వం తీసుకోండి

ఆత్మకూరు : పద్మశాలి సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వెల్దె వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వం ఉంటేనే రానున్న రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక సందర్భంగా ఓటు హక్కు ఉంటుందని తెలిపారు. పద్మశాలి కులస్తులు సంఘంలో తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికలో ఓటు ఉండదని స్పష్టం చేశారు. సభ్యత్వం తీసుకోవడాన్ని బాధ్యతగా భావించాలని సూచించారు. సమావేశంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి న్యాతని ప్రవీణ్‌కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇర్సడ్ల సదానందం, జిల్లా కార్యదర్శి వెల్దె సదానందం, యూత్ మండల అధ్యక్షుడు మార్త రంజిత్, కార్యదర్శి అలువాల రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డెపెల్లి వేణుగోపాల్, చిమ్మని దేవరాజు, మార్త కేదారి, వెంకట్, నర్సయ్య, నరేందర్, వడ్డెపెల్లి రవి, పాపని రవీందర్, బూర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ అధికారిపై చర్య తీసుకోవాలి

వరంగల్ రూరల్: బీసీ వెల్ఫేర్ వరంగల్ జిల్లా అధికారి శంకర్‌నాయక్‌పై చర్య తీసుకోవాలని టీఎస్‌జీటీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్ కోరారు. ఈమేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్యకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంకిషన్ మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న హాస్టల్ అధికారులు, సిబ్బందిని శంకర్‌నాయక్ వేధిస్తున్నారని తెలిపారు. వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, హాస్టళ్లకు కేటాయించిన బడ్జెట్‌ను సకాలంలో పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. హాస్టల్ అద్దె భవనాలకు సకాలంలో అద్దెలు చెల్లించకుండా అలసత్వం వహిస్తూ, యజమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్షుడు వీరన్న, కార్యదర్శి రవికుమార్, జోసెఫ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

ఖిలా వరంగల్: పెరిక కులస్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ తూర్పుకోటలో పెరిక కుల సంఘం, కాకతీయ పెరిక పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో తొలుత తెలంగాణ ఉద్యమ నేత, తొలి అమరుడు సుంచు చంద్రమౌళి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. పెరిక కులానికి విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక, రాజకీయ రంగాల్లో దక్కాల్సిన వాటా దక్కట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిక కులస్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా సంక్షేమానికి బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సుంచు వీరన్న, బెడిదే వీరన్న, బొలుగొడ్డు శ్రీనివాస్, వనపర్తి ధర్మరాజు, కందిమల్ల మహేష్, అర్షం రాంబాబు, ఏసీరెడ్డి ప్రభాకర్, బొలుగొడ్డు శ్రీనివాస్, రఘు, అమృత్, పాల్గొన్నారు.